క్లుప్తంగా

ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం



నరేష్‌ను సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నేతలు

జహీరాబాద్ టౌన్: అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) డైరెక్టర్‌గా నియమితులైన నరేష్ గౌడ్‌ను యువజన కాంగ్రెస్ నాయకులు ఆదివారం సన్మానించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి పదవి రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు స్వరాజ్, అభిలాష్, రమేష్, రాజు, మహేష్, శ్రీకాంత్, నరసింహ, సోహెల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం



మరమ్మతు పనులు పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్

నారాయణఖేడ్: పట్టణ శివారులోని సంపులోని విద్యుత్ మోటారు పాడైపోయింది. దీంతో ఆదివారం మున్సిపల్ పరిధిలోని ఎడ్లబజార్, ప్రాంతీయ ఆసుపత్రి, పెద్దమసీదు, శ్రీరామమందిరం ఆవరణల్లోని ట్యాంకులకు నీటి సరఫరా కాక ఆయా ట్యాంకుల పరిధిలోని కాలనీల్లో నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ ఉదయం అక్కడకు వెళ్లి పాడైన మోటారుకు అవసరమైన మరమ్మతులు చేయించారు. సాయంత్రానికి సరఫరా పునరుద్ధరించారు. వేసవి కాలమైనందునా సరఫరాలో అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తాగునీటి సరఫరా విభాగం ఇన్‌చార్జి శ్రావణ్‌కు ఆనంద్ షెట్కార్ సూచించారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం



టాస్ వేస్తున్న సాగర్ షెట్కార్

నారాయణఖేడ్: క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, జిల్లా నాయకులు సాగర్ షెట్కార్‌లు అన్నారు. ఖేడ్ నియోజకవర్గంలోని పంచాయతీల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఖేడ్ అనురాధ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని ఆదివారం వారు ప్రారంభించారు. క్రీడాకారులైన పంచాయతీ కార్యదర్శులను పరిచయం చేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలన్నారు. విజేతలకు శివచంద్ర స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తామన్నారు. నాయకులు శివరావు షెట్కార్, శివమాలిపటేల్, నగేష్ చారి, సాయిదిగ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు సత్కారం



చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్‌ను సన్మానిస్తున్న వ్యాపారులు

నారాయణఖేడ్: స్థానిక సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఖేడ్ ప్రాంత స్థిరాస్తి వ్యాపారులు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఇటీవల స్థానిక మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్‌లను స్థిరాస్తి వ్యాపారులు కట్టకింది శంకర్‌రెడ్డి, హాజీ, దుర్గాగౌడ్, పాండు, ఆశయ్య, సంజీవరావు పాటిల్, గౌస్, భూమన్న, రాంచందర్, అబ్బు తదితరులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

బీజేపీలోకి మాజీ కౌన్సిలర్

జోగిపేట(అందోల్): ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో అందోల్–జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాజుల నవీన్‌కుమార్, పార్టీ పట్టణ నాయకుడు, మున్సిపల్ చైర్మన్ సన్నిహితుడు కడాల రాములు బీజేపీలో ఆదివారం చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లో, గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో 0–5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడారు. పోలియో రహిత సమాజానికి కృషి చేద్దామన్నారు. చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా తల్లిదండ్రులు వేయించాలన్నారు. ఇది ఆరోగ్యపరంగా వారి భవిష్యత్‌ను మారుస్తుందన్నారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



పటాన్‌చెరు: చిన్నారికి చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నారాయణఖేడ్: శిశువుకు చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మునిపల్లి : ఖమ్మంపల్లిలో



జిన్నారం: శివానగర్‌లో..



రామచంద్రాపురంలో..



న్యాల్‌కల్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



హత్నూరలో..



కందిలో...



ఝరాసంగంలో..

ఆధునిక సౌకర్యాల కల్పన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అధునాతన సౌకర్యాలతో తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ భవనాన్ని నిర్మించామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తెల్లాపూర్‌లో నూతనం నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి మున్సిపల్ పరిధిలో ఆధునిక సౌకర్యాలతో మున్సిపల్ కార్యాలయ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. తెల్లాపూర్‌లో రూ.10కోట్ల అంచనాతో మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించామన్నారు. దానిని త్వరలో ప్రారంభిస్తామని వివరించారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కోరిక మేరకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. అనంతరం మున్సిపల్ భవన మ్యాప్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాలాజీ, శ్రీశైలం, రవీంధర్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

వైభవంగా ప్రాణ ప్రతిష్ఠ

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని సంగమేశ్వర మాణిక్ ప్రభు ఆలయ ప్రాణ ప్రతిష్ఠ ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ క్రతువు పూర్తి చేశారు. ఎమ్మెల్యే కె. మాణిక్‌రావు ప్రాణ ప్రతిష్ఠలో పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. అనంతరం అన్నదానం, ప్రసాద వితరణ నిర్వహించారు.



యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

శివరాత్రి ఉత్సవాలకు రండి

- ఎమ్మెల్యేను ఆహ్వానించిన బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం ఈవో శశిధర్ రెడ్డి

పటాన్‌చెరు: బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని ఆలయ ఈఓ శశిధర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, అర్చకులు ఆదివారం ఆహ్వానించారు. అనంతరం ఆయనకు ఆలయ ఈఓ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో బీరంగూడ మల్లికార్జున స్వామి దేవస్థానం అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కుమార్తె విందు వేడుక



పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చిత్రంలో దామోదర దంపతులు తదితరులు

సంగారెడ్డి: మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష మణికంఠ వివాహ రిసెప్షన్ విందు వేడుక ఆదివారం చౌటకూరు మండలంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు హాజరై ఆశీర్వదించారు. ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, ఈటెల రాజేందర్, అద్దంకి దయాకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, ఇందిరా శోభన్, పటాన్‌చెరు ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, భారీ సంఖ్యలో హాజరయ్యారు.

రాజనెల్లి టోర్నీ విజేత పీపీసీసీ జట్టు

కోహీర్(జహీరాబాద్) : పిచెర్యాగడి మైదానంలో 10 రోజులుగా నిర్వహిస్తున్న రాజనెల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ విజేతగా పిచెర్యాగడి కొత్త తండా పీపీసీసీ 11 జట్టు నిలిచింది. రాజనెల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత జట్టుకు ముఖ్యఅతిథులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, పార్టీ జహీరాబాద్ బ్లాక్ ప్రెసిడెంట్ అర్షద్, పిచెర్యాగడి మాజీ సర్పంచ్ రవికిరణ్ రూ.31 వేలు నగదు ట్రోఫీని అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విజయ్ రాథోడ్ కైవసం చేసుకున్నాడు. మ్యాన్ ఆఫ్‌ద సిరీస్ అవార్డును రాజనెల్లి జట్టు కీడాకారుడు నవీన్ పొందాడు. బెస్ట్ బ్యాటర్‌గా రాజనెల్లి క్రీడాకారుడు ధన్‌రాజ్, బెస్ట్ ఫీల్డర్ పిచెర్యాగడి తండా క్రీడాకారుడు సతీష్ ఎంపికయ్యారు. టోర్నీలో పాల్గొన్న 60 జట్ల వారికి టోర్నీ నిర్వాహకులు రాజనెల్లి ఫ్రెండ్స్ 11 క్రీడాకారులు బాల్‌రాజ్, నవీన్, ధన్‌రాజ్, ఇస్మాయిల్, ప్రవీన్, పెంటయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సంగారెడ్డి: సమ్మేళనానికి హాజరైన పూర్వవిద్యార్థులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని వెంకటేశ్వర హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా జరిగింది. 1998–99 బ్యాచ్‌కు చెందిన 65 మంది 25 ఏళ్ల తరువాత తోటి స్నేహితులు కలుసుకొని ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రోజంతా సరదగా గడిపారు. వెంకటేశ్వర్ స్కూల్ ప్రిన్సిపాల్ దశరథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీలత ,ఊర్మిళ , ప్రసన్న, వినోద్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సునీల్, రాఘవేందర్ నాగేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి: సంగారెడ్డిలోని పాత క్యారీ బాప్టిస్ట్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 1997–98 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు అదే పాఠశాలలో 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా కలిశారు. 25 సంవత్సరాలు తర్వాత కలిసిన వారు పాత జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనిత, భావన, గీత, హరిణి, పల్లవి, విజయ భాస్కర్, సురేష్ కుమార్, రాజేష్, మల్లికార్జున్, శ్రీనివాస్, అనిల్, హరీస్, ప్రవీణ్ కుమార్, సురేష్ వర్మ, అభినందు, బాలాజీ, రవికుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ టౌన్: పూర్వ విద్యార్థులు

చైన్ స్నాచింగ్

పటాన్‌చెరు టౌన్: మహిళ మెడ నుంచి పుస్తెల తాడును గుర్తుతెలియని దుండగుడు తెంపుకెళ్లాడు. ఈ సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి పాత బస్టాండ్ భవానీ నగర్‌లో ఉంటున్న యశోద మార్చి 1న సాయంత్రం రుద్రారం గణేష్‌గడ్డ దేవస్థానంలో నిద్ర చేసేందుకు వచ్చారు. మరుసటి రోజు స్నానం చేసి దుస్తులు మార్చుకునే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మెడలో ఉన్న నాలుగున్నర తులాల పుస్తెలతాడు తెంపుకొని వెళ్లిపోయాడు. తేరుకొని దేవస్థానం సెక్యూరిటీ గార్డుతో చుట్టు పక్కలంతా వెతికినా అతని ఆచూకీ లభించలేదు. బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జోగిపేట(అందోల్): ఇటీవల అందోల్ మండలం మాసానిపల్లి గ్రామ శివారులో జరిగిన ప్రమాదంలో ఎండీ వాజిద్, ముక్రమ్, ఎండీ హాజీలు మృతిచెందగా.. వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ ఆదివారం పరామర్శించారు. ఆపై ఆర్థిక సాయాన్ని అందజేశారు. మైనార్టీ నాయకులు ఎండీ సలీం, జర్నలిస్టులు నహీం, అర్షద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అర్షత్ మోహియొద్దీన్, రఫీక్, పలువురు ఆయన వెంట ఉన్నారు.

బీబీ పాటిల్‌ను కలిసిన బీజేపీ నేతలు



బీబీ పాటిల్‌ను కలిసిన జహీరాబాద్ నాయకులు

జహీరాబాద్ టౌన్: ఎంపీ బీబీ పాటిల్‌ను జహీరాబాద్ బీజేపీ నాయకులు కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆయన్ను కలిసి ఎంపీ టికెట్ వచ్చినందుకు అభినందనలు తెలిపి సన్మానించారు. ఎంపీని కలిసిన వారిలో అరుణ్‌కుమార్, శ్రీనివాస్ కుల్‌కర్ణి తదితరులు ఉన్నారు. జహీరాబాద్ బీజేపీ ఎంపీ టికెట్ ఇచ్చినందుకు పార్టీ నాయకులు పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

సంక్షిప్త వార్తలు



◆ శ్రీశైలానికి తరలిన మాలధారులు

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని మాదారంలో శివ మాల ధరించిన శివస్వాములు ఆదివారం శ్రీశైలానికి తరలి వెళ్లారు. గురుస్వామి అనిల్ ఆధ్వర్యంలో శివస్వాములు ఇరుముడులను ధరించారు. మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ శివస్వామి ఆధ్వర్యంలో వంద మంది శ్రీశైలానికి తరలి వెళ్లారు.

◆ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నారాయణఖేడ్: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 45 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. పనిభారం తగ్గించడంతోపాటు పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు.

డివిజన్‌లో 97 శాతం పల్స్‌పోలియో

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శంకర్



శాంతినగర్‌లో చుక్కల మందు వేస్తున్న వైద్య సిబ్బంది

జహీరాబాద్ టౌన్: డివిజన్‌లో తొలిరోజు ఆదివారం పల్స్‌పోలియో విజయవంతం అయిందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శంకర్ తెలిపారు. ఆయా కేంద్రాల పరిధిలో మొత్తం 34,384 మంది చిన్నారులను గుర్తించగా 33,352 పిల్లలకు అంటే 97 శాతం మందికి చుక్కల మందు వేశారు. 292 పోలియో బూత్‌లు, 11 ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. 9 మొబైల్ బృందాలు, 564 మంది ఏఎన్‌ఎం, ఆశావర్కర్లతో 2,414 డోసులు వేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణం

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఉదయం 11.30 మార్కెట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మలారెడ్డి హాజరు కానున్నారని ప్రస్తుత మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కందికృష్ణ తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సడాకుల కుమార్, వైస్ చైర్మన్‌గా మ్యాడమ్ రాధాకృష్ణ అలియాస్ కందికృష్ణ, డైరెక్టర్లుగా బేగరి చిరంజీవి, విశ్వనాథ్ కళావతి, గడీల నరేందర్‌గౌడ్, జిన ప్రశాంత్‌గౌడ్, చౌహన్‌సోమ్లా, పి.శివకుమార్, సయ్యద్ యూసుఫ్, ఎస్.మధుకర్‌రెడ్డి, బీ సైలేందర్‌రెడ్డి, కే శేఖర్, కే లక్ష్మణ్‌కుమార్, కే రమేష్, ఎం.మాణిక్‌రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు.

నేడు శోభాయాత్ర

నారాయణఖేడ్: పట్టణంలో ఈనెల4న శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రజనీకాంత్ తెలిపారు. అయోధ్యలోని బాలరాముడి దర్శనానికి వెళ్లే యాత్రికులతో కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యాత్రికులతోపాటు రామభక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం

సంగారెడ్డి టౌన్: భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సంగారెడ్డి లోని జిల్లా కార్యాలయంలో పతాక ఆవిష్కరణ ఉంటుందని జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి అన్నారు. అనంతరం కార్యవర్గ సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ఉంటాయన్నారు. రైతులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు టౌన్: మహాశివరాత్రి పూజల్లో భాగంగా రామలింగేశ్వర దేవస్థానం, మహాదేవుని ఆలయం, ఉమామహేశ్వర దేవస్థానంలో సోమవారం ఉదయం 6 గంటలకు పంచామృత అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం శివస్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయా ఆలయాల అర్చకులు మహేష్, ఓంకార్లు తెలిపారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలన్నారు.